తెలంగాణ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది

- దేశానికే ఆదర్శంగా ఉండేలా సరికొత్త ప్రణాళికలు
- నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఉదయ్‌కుమార్
- రాష్ట్ర సాధనకోసం తొలి, మలిదశ ఉద్యమంలో అమరులకు ఘన నివాళి

జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జెండావిష్కరణ చేస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, జూన్ 2 : తెలంగాణ నిరంతర ప్రగతిశీల రాష్ట్రంగా యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను రూపొందిస్తోందని, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ రైతు భరోసా, రైతుల రుణమాఫీ పథకాల అమలుతోపాటు వ్యవసాయ కమిషన్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జెండావిష్కరణ చేసి సందేశాన్ని ఇచ్చారు. అంతకుముందు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి అమరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవ వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, ప్రజలకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, పత్రికా సిబ్బందికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం జరిగిన తొలి, మలిదశ ఉద్యమంలో ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమర వీరులందరికీ నివాళులర్పిస్తున్నామన్నారు. తెలంగాణ ఏఆశయంతో అయితే ఏర్పడిందో ఆ దిశగా మనందరం అందరి ఆశల మేరకు కృషి చేసి స్వేచ్ఛ, సామాజిక న్యాయం పాటించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఈ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అందరినీ కోరారు. రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామాజిక న్యాయం ప్రతిపదికగా సమస్త ప్రజానీకానికి పంపిణీ జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పురోగమిస్తున్నదన్నారు. తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను చేస్తుందని, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ రైతు భరోసా, రైతు రుణమఫీ పథకాల అమలుతోపాటు వ్యవసాయ కమిషన్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. జిల్లాలో 778 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, జూన్ నెలలో పాఠశాలల ప్రారంభానికి ముందే రాష్ట్రమంతటా బడిబాట కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గత శాసనసభ, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును అధిక సంఖ్యలో వినియోగించుకున్నందున జిల్లా ప్రజలకు, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించిన అన్ని స్థాయిల ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు, జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డితో కలిసి తెలకపల్లి మండలం పెద్దపల్లికి చెందిన అమరుడు జంగం శంకర్ కుటుంబ సభ్యులను కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే అధికారులు పూలమాల శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంతకుముందు కలెక్టర్ కార్యాలయం ఎదుట అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, జిల్లా పోలీస్ కార్యాలయం ఎదుట ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా ప్రజాపరిషత్ ఎదుట జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆయా శాఖల బాధ్యులు మువ్వెన్నెల జెండాలను ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ వేడుకలను జరుపుకొన్నారు.

నాగర్‌కర్నూల్ : కలెక్టరేట్ ఎదుట జెండావిష్కరణ చేస్తున్న అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్

నాగర్‌కర్నూల్ : పోలీస్ కార్యాలయం ఎదుట జెండావిష్కరణ చేస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

సంబురంగా..

■ అంబరాన్నంటిన రాష్ట్ర అవతరణ వేడుకలు ■ వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లావ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వాడవాడలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను సంబురంగా నిర్వహించారు. రాష్ట్ర అవతరణ వేడుకల్లో ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి, వంశీకృష్ణ, కశిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని జాతీయ పతాకానికి సెల్యూట్ చేశారు. అదేవిధంగా అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ ఉదయ్‌కుమార్, పోలీసు కార్యాలయంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ పతాకం ఆవిష్కరించి రాష్ట్ర అవతరణ వేడుకలను కనులపండువగా నిర్వహించారు.

- నెట్‌వర్క్, జూన్ 2, (నమస్తే తెలంగాణ)

అచ్చంపేట : అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

వెల్దండ : సమ్మేళనంలో పాల్గొన్న గురువులు, పూర్వ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం

వెల్దండ/వంగూరు, జూన్ 2 : వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-06 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చాలా సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వపు విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని, పాత జ్ఞాపకాలు నెమరువేసుకొన్నారు. గురువులను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అదేవిధంగా వంగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991-92 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం వంగూరులోని వైవి ఫంక్షన్ హాల్‌లో సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను, అటెండర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, చెన్నయ్య, శ్రీనివాసాచారి, భాస్కర్ రావు, పద్మ, శ్రీనుగౌడ్, ఆంజనేయులు, మల్లేశ్, అశోక్, కుమార్, జ్యోతి, యాదమ్మ, స్వామి, గాయత్రి, గురువులు రామకృష్ణారెడ్డి, భద్రయ్య, కృష్ణయ్య, పూర్వ విద్యార్థులు జనార్దన్‌రెడ్డి, అశోక్‌గౌడ్, నరేశ్, బాలు, విష్ణు, సుల్తాన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కల్వకుర్తి : అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

అచ్చంపేట : జాతీయజెండాను ఆవిష్కరించి వందనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

వెల్దండ : తాసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న తాసీల్దార్, అధికారులు

లింగాల: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయజెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ లింగమ్మ

తిమ్మాజిపేట : ఎమ్మార్సీ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎంఈవో శ్రీనివాసులు

కల్వకుర్తి రూరల్ : కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయం వద్ద పతాకావిష్కరణలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

తాడూరు : ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండావిష్కరణ చేస్తున్న ఎంపీపీ శ్రీదేవి

పెంట్లవెల్లి: గోప్లాపురంలో జెండాను ఎగురవేస్తున్న తాసీల్దార్ హిమబిందు

కొల్లాపూర్ రూరల్ : నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మున్సిపల్ కార్మికుల సమ్మె

- ఎమ్మెల్యే వంశీకృష్ణ హామీతో విరమణ

అచ్చంపేట రూరల్, జూన్ 2: పెండింగ్ వేతనాలను చెల్లించాలని మున్సిపల్ కార్మికులు ఆదివారం ఆందోళ బాట పట్టారు. పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయ ఆవరణలో బైఠాయించారు. తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలుపుతూ మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీగా నినాదాలు చేస్తూ సమ్మె శిబిరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఏప్రిల్, మే వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ కార్మికుల వద్దకు వెళ్లి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ శ్యాం సుందర్‌తో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పెండింగ్ వేతనాలు అందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే స్పందించడంతో సమ్మెను విరమిస్తున్నట్లు కార్మిక నాయకులు ప్రకటించి విధుల్లో చేరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు ఎస్.మల్లేశ్, కార్మికులు హుస్సేన్, పాండు, కృష్ణ, కృష్ణమ్మ, బాలమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

My client Kalla Sanjeeva S/o Kalla Balaiah, aged: 44 years, Occu; Agril, R/o. H.No.2-88, Thimmaipally Village, Charakonda Mandal, Nagarkurnool Dist, Telangana State have Lost his Original Link Document No.723/1990 of his Plot No.58 an admeasuring 116 Sq. yards in Sy.No. 768, Situated at Kalwakurthy Town/ Municipality at Kalwakurthy Town on 22-05-2024 while attending his Bank Loan work at Kalwakurthy Town and even after his through efforts & search it is not traced out the same, if anybody have seen, found or traced out the above Original Link Document No. 723/1990 the same may be informed below numbers , the informed person will be suitably rewarded.

J. SHANKARAIAH B.Com, L.L.B, Advocate/Notary, H.No.6-78, Gandhinagar, Opp: Police Station, Kalwakurthy, Nagarkurnool Dist. Cell Nos.9394825107, 9110311077

ఎమ్మెల్సీ గెలుపు శుభసూచకం

- నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపుతో బీఆర్ఎస్ శ్రేణుల సంబురం
- పటాకులు కాల్చి స్వీట్లు పంచిపెట్టిన నాయకులు

కల్వకుర్తి, జూన్ 2 : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపును పురస్కరించుకొని ఆదివారం కల్వకుర్తిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకొన్నారు. పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార మధంతో ఎన్ని కుట్రలు పన్నినా.. బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపును అడ్డుకోలేకపోయారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రంలో తిరిగి అధికారం బీఆర్ఎస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ ఎంపీపీ గోవర్ధన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, నాయకులు మధు, సూర్యప్రకాశ్‌రావు, శ్రీశైలం, చెన్నకేశవులు ఉన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, జూన్ 2 : మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపొందడం శుభసూచకమని గులాబీ పార్టీ మండలాధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు ఆదివారం విలేకరులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. నవీన్‌రెడ్డి గెలుపునకు కృషి చేసిన ప్రతిఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ గోపాల్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, భాస్కర్, సుధాకర్, ఎల్లయ్యయాదవ్, బాలస్వామి, శ్రీను, గణేశ్ పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జూన్ 2 : ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి ఘన విజయం సాధించడంపై తిమ్మాజిపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, నాయకులు జోగు ప్రదీప్, స్వామి, హుస్సేని, సత్యం, తారాసింగ్, నవీన్, సలావుద్దీన్ పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, జూన్ 2: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో నవీన్‌కుమార్‌రెడ్డి విజయం సాధించడంపై బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, బీఆర్ఎస్ నేతలు గజ్జెయాదయ్యగౌడ్, చండీశ్వర్‌గౌడ్, ఈదమయ్య, తన్నీరు రామకృష్ణ, రమేశ్, సలీంలు ఆదివారం హర్షం వ్యక్త చేశారు. అలాగే రేపు లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కూడా నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట, జూన్ 2 : ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపుపై అచ్చంపేటలో ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకొన్నారు. మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సూచన మేరకు అచ్చంపేటలో సంబురాలు మిన్నంటాయి. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేశ్‌రావు, ఖాజా కుతుబొద్దీన్, నాయకులు శంకర్, హుస్సేన్, రహమత్, శ్రీనునాయక్, ఆంజనేయులు, సురేశ్, శ్రీరాములు, నరేశ్ పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, జూన్ 2 : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి విజయం సాధించడంతో సింగిల్‌విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, సింగిల్ విండో వైస్‌చైర్మన్ వెంకటగిరి, డైరెక్టర్ శంకర్‌నాయక్, నాయకులు శ్రీనివాసులు, రమేశ్, నర్సింహ పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, జూన్ 2 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి గెలిచిన సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, నాయకులు చల్లామధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుమలరావు, పర్వతాలు, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, నర్సింహ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీలు భీమయ్య గౌడ్, హనుమంతు నాయక్, కొండల్ యాదవ్, ప్రభాకర్, రాజు, శేఖర్, రవి, సజ్యా, సాయిలు, వెంకట్, పోలె అశోక్, ఏకుల శ్రీను, నారాయణ రెడ్డి, నాగయ్య ఉన్నారు.

వంగూరులో..

వంగూరు, జూన్ 2 : ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిపై గెలుపొందడంపై వైస్ ఎంపీపీ సంధ్యానర్సింహారెడ్డి, నాయకులు గణేశ్‌రావు, రాజేందర్‌రెడ్డి, సురేందర్ ఆదివారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌కు మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, జూన్ 2 : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఘనవిజయం సాధించడంపై స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో కూడా బీఆర్ఎస్ అభ్యర్థులే ఘనవిజయం సాధిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉమామహేశ్వరి, జెడ్పీటీసీ చిట్టెమ్మ, మల్లేశ్వరం, ఎంపీటీసీలు వెంకటేశ్వర్లు, ఈశ్వరికుమారి, నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, వెంకటేశ్వర్లు, విజయరామారావు, ఎస్‌కే ఖాజా పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, జూన్ 2 : కొల్లాపూర్‌లో ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపు సందర్భంగా సంబురాలు నిర్వహించుకున్నారు. సీఎం సొంత జిల్లాలో అధికార పార్టీ ఆగడాలకు అడ్డుకట్ట పడిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామచంద్ర యాదవ్ అన్నారు. ఎమ్మెల్సీ ఫలితాలు వెలుబడిన వెంట నే బీఆర్ఎస్ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఇంటి నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి పటాకులు కాల్చి సంబురాలు చేసుకొన్నారు.

అచ్చంపేట: స్వీట్లు పంపిణీ చేసుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

తిమ్మాజిపేటలో బీఆర్ఎస్ శ్రేణులు..

వెల్దండలో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

కల్వకుర్తిలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-327724-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794